రౌడీలతో బెదిరింపులు

బండ్ల గణేశ్‌పై క్రిమినల్ కేసు

బంజారాహిల్స్,మే 2: ఇంట్లో అద్దెకు దిగి, ఖాళీ చేయకపోగా తన ఇంట్లోకి వెళ్లకుండా రౌడీల సాయంతో అడ్డుకుని బెదిరింపులకు దిగాడంటూ హీరా గ్రూప్ సీఈవో నౌహీరాషేక్ ఇచ్చిన ఫిర్యాదుతో సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేశ్‌పై ఫిలింనగర్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్ సైట్-2లోని నౌహీరాషేక్‌కు చెందిన సుమారు రూ.75 కోట్ల విలువైన భవనాన్ని 11 నెలల అగ్రిమెంట్‌తో మూడేండ్ల కిందట బండ్ల గణేశ్‌కు అద్దెకు ఇచ్చారు. ఆ తర్వాత హీరా గ్రూప్ సీఈవోగా ఉన్న నౌహీరా షేక్‌పై ఈడీ కేసులు నమోదయ్యాయి. దీంతో ఆమె పేరుతో ఉన్న అనేక ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిలింనగర్ సైట్-2లోని భవనాన్ని కూడా ఈడీ అటాచ్ చేసింది. కాగా, ఇటీవల జైలు నుంచి విడుదలైన నౌహీరా షేక్ తన ఆస్తులను విక్రయించి, బాధితులకు బకాయిలు చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 15న బండ్ల గణేశ్ అద్దెకు ఉంటున్న భవనం వద్దకు వెళ్లగా వాగ్వాదం చోటు చేసుకుంది. ఇల్లు ఖాళీ చేయాలని చెప్పేందుకు వెళ్లిన తనను బండ్ల గణేశ్‌తో పాటు అతడి వెంట ఉన్న రౌడీలు తీవ్ర స్థాయిలో బెదిరించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, తనపైనే కేసు పెట్టారని పేర్కొంటూ ఇటీవల డీజీపీకి ఫిర్యాదు చేశారు. నౌహీరా షేక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం నిర్మాత బండ్ల గణేశ్‌తో పాటు ఇతరులపై కూడా ఫిలింనగర్ పోలీసులు ఐపీసీ 341, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తప్పుడు లెక్కలు చూపించి.. వాడుకొని..

బంజారాహిల్స్, మే 2: పనిచేస్తున్న సంస్థకు టోకరా వేసిన ఉద్యోగిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 63లోని ట్రీ ఇన్ అనే హోటల్‌లో దండు సుధాకర్ నాలుగేండ్లుగా రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తున్నాడు. రోజువారీ కలెక్షన్లను, బాంకెట్ హాల్ బుకింగ్స్.. తదితర పనులను సుధాకర్ చూస్తుంటాడు. కాగా, ఇటీవల హోటల్‌కు సంబంధించిన లెక్కలు చూస్తుండగా.. కస్టమర్ల నుంచి వచ్చిన అమౌంట్‌లో సుమారు రూ.6 లక్షలు తగ్గినట్లు తేలింది. దీంతో హోటల్ నిర్వాహకులు వల్లభనేని కృష్ణమోహన్ బాబు నిలదీయగా.. తన వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నట్లు సుధాకర్ అంగీకరించాడు. నెల రోజుల్లో డబ్బులు చెల్లిస్తానని చెప్పడంతో పనిలో కొనసాగిస్తున్నారు. ఇటీవల మరో కస్టమర్ వద్ద నుంచి రూ.3లక్షలు తీసుకుని బాంకెట్ హాల్ బుకింగ్ చేస్తానని మోసం చేసినట్లు బయట పడింది. దీంతో తమను మోసం చేసిన సుధాకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ యజమాని కృష్ణమోహన్ బాబు గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఐపీసీ 406, 408, 420 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఢిల్లీ పోలీసుల నుంచి కాపాడేందుకేనా.!

సీసీఎస్ వద్ద హైడ్రామా..!

సిటీ సైబర్‌క్రైమ్ పోలీసుల అదుపులో కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్

సీసీఎస్ బయటే వేచి ఉన్న 'ఢిల్లీ సైబర్‌క్రైమ్'

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): సీసీఎస్ వద్ద గురువారం హైడ్రామా నెలకొన్నది. ఢిల్లీ నుంచి పోలీసులు వచ్చిన కొద్ది సేపటికే సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులు కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్‌ను అదుపులోకి తీసుకోవడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ పోలీసుల నుంచి వారిని కాపాడేందుకేనన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. గురువారం సీసీఎస్ వద్ద చోటుచేసుకున్న ఈ నాటకీయ పరిణామాలకు సంబంధించి..వివరాలివి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియోలను మార్ఫింగ్ చేశారని కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులపై ఢిల్లీలో కేసు నమోదైంది. రాష్ట్ర బీజేపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుపై కూడా హైదరాబాద్ సీసీఎస్‌లో కేసు నమోదైంది. వీడియో మార్ఫింగ్ చేసి సర్క్యూలేట్ చేసిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులను అరెస్టు చేసేందుకు గురువారం ఢిల్లీ నుంచి అక్కడి సైబర్‌క్రైమ్ పోలీసులు హైదరాబాద్‌కు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న హైదరాబాద్ పోలీసులు.. వారి కంటే ముందే కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు సోషల్ మీడియా ప్రతినిధులను అదుపులోకి తీసుకొని రహస్య ప్రదేశంలో దాచిపెట్టారు. ఈ సమాచారం మీడియా ప్రతినిధులకు తెలియడంతో నిర్ధారణ కోసం సీసీఎస్‌కు పెద్దసంఖ్యలో చేరుకున్నారు.

మిట్ట మధ్యాహ్నం మండుటెండలో..

కేసు విచారణ సాగుతున్నదని, తాము ఎవరినీ అదుపులోకి తీసుకోలేదంటూ మధ్యాహ్నం వరకు పోలీసులు చెబుతూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే పోలీసుల అదుపులో ఐదుగురు నిందితులు ఉన్నట్లు ఒక వీడియో బయటకు వచ్చింది. దీంతో నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారా..లేదా అనే విషయాన్ని చెప్పాలంటూ..మీడియా ప్రతినిధులు సీసీఎస్ వద్దే ఉండి.. ఉన్నతాధికారులను కలిసేందుకు ప్రయత్నించారు. అయితే మీడియాకు సీసీఎస్ లోపలికి అనుమతి లేదంటూ.. బయటకు తోసేసే పనిచేశారు. నిందితుల సమాచారం బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నారు. ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చిన బాధితుల సెల్‌ఫోన్లను సైతం బయటే పెట్టి పోవాలని, దర్యాప్తు అధికారులు ఎవరైనా పిలిస్తేనే లోపలికి వెళ్లాలని, లేకుంటే ఎవరినీ అనుమతించేది లేదంటూ అక్కడున్న సిబ్బంది వచ్చిన వారిని బయటకు పంపించారు. కాగా, మిట్ట మధ్యాహ్నం మండుటెండల్లో.. సీసీఎస్ బయట మీడియా ప్రతినిధులు సమాచారం కోసం ఎదురు చూశారు.

ఎండలో ఉన్నారని తెలియదు..

మీడియాను బయట ఉండమని చెప్పలేదు. సమాచారం వస్తే చెబుతామని మీడియాకు సూచించాం. ఇప్పటికైతే ఆ సమాచారం మాకు కూడా తెలియదు. వెళ్లిపోవాలంటూ సూచించాం. ఎండలో ఇంకా ఉన్నారనే విషయం తమకు కూడా తెలియదంటూ సీసీఎస్ అడ్మిన్ ఏసీపీ అప్పలనాయుడు 'నమస్తే తెలంగాణ'కు చెప్పారు.

సీసీఎస్ పరిసరాల్లో ఢిల్లీ పోలీసులు

సాయంత్రానికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ కొందరు తమ అదుపులో ఉన్నారని సీసీఎస్ సైబర్‌క్రైమ్ ఏసీపీ శివ మారుతి నిర్ధారించారు. వారిని విచారించి వివరాలు తీసుకుంటున్నామన్నారు. అయితే, హైదరాబాద్ పోలీసులు నిందితులకు రక్షణగా ఉన్నా, అరెస్ట్ చేసినా వారికి 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చి.. పంపించే అవకాశాలుండటంతో ఢిల్లీ పోలీసులు నిందితుల కోసం సీసీఎస్ బయట చక్కర్లు కొడుతూ కనిపించారు. సీసీఎస్ పోలీసులు వారిని విడుదల చేయడంతోనే తాము అరెస్ట్ చేసి తీసుకెళ్లాలనే భావన ఢిల్లీ పోలీసుల్లో ఉండటంతో సైబర్‌క్రైమ్ పోలీసులు రాత్రి వరకు కూడా తమ అదుపులో ఉన్న వారిని అరెస్ట్ చేశారా.? నోటీసులు ఇచ్చి పంపుతున్నారా? అనే విషయాన్ని నిర్ధారించడంలో తడబడ్డారు. ఇదిలా ఉండగా.. గురువారం ఉదయమే నిందితుల కోసం బేగంబజార్ పోలీసుల సహకారంతో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌లో సోషల్‌మీడియా వారియర్స్ గురించి వాకబు చేసినట్లు తెలిసింది. వాళ్లు అక్కడ లేరని నిర్ధారించుకున్న తర్వాతే సీసీఎస్‌లో ఉన్నారనే సమాచారంతో అక్కడి పరిసరాల్లోనే మకాం వేసినట్లు సమాచారం.

అగ్గువకు పిస్టల్ కొని..

కుత్బుల్లాపూర్, మే 2: అక్రమ సంపాదన కోసం ఆయుధాలు విక్రయించేందుకు పథకం వేసిన ఓ యువకుడు కటకటాలపాలయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్‌లోని అయోధ్యనగర్‌కు చెందిన వంశీ కృష్ణగౌడ్ (23) తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో తక్కువ ధరకు ఆయుధాలు కొనుగోలు చేసి, అవసరమైన వ్యక్తులకు ఎక్కువ ధరకు విక్రయించాలని నిర్ణయం తీసుకున్నాడు. ఈ క్రమంలో ఏడాది కిందట ఫేస్‌బుక్ ద్వారా మధ్యప్రదేశ్‌కు చెందిన విశాల్‌యాదవ్ (గన్‌రన్నర్)ను పరిచయం చేసుకున్నాడు.. ఈ పరిచయంతో తాను ఆయుధాలను పంపిస్తాను.. వాటిని అవసరం ఉన్న వారికి ఎక్కువ ధరకు విక్రయించి డబ్బు సంపాదించుకోవచ్చునని విశాల్ యాదవ్ సలహా ఇచ్చాడు. అంగీకరించిన వంశీకృష్ణ.. మార్చి 6న ఒక పిస్టల్‌ను కొనుగోలు చేసేందుకు రూ.50 వేలకు ఒప్పందం కుదుర్చుకొని, ఫోన్ పే ద్వారా రూ.19 వేలు పంపించాడు. ఆ తర్వాత ఖాజీపేటకు పిస్టల్‌ను వచ్చిందని తెలుసుకొని, అక్కడికి తన స్కూటీపై వెళ్లి మూడు బుల్లెట్లతో కూడిన పిస్టల్‌ను తీసుకొని మిగతా డబ్బులు ఇచ్చాడు. ఆ తర్వాత కుత్బుల్లాపూర్‌కు వచ్చిన అతడు.. పిస్టల్ కొనుగోలుదారుల కోసం వెతకడం మొదలు పెట్టాడు. పిస్టల్‌ను తన బైక్‌లోనే పెట్టుకుని తిరుగుతున్నాడు. పోలీసులు చేపట్టిన వాహనాల తనిఖీలో అతడు పట్టుబడటంతో రిమాండ్‌కు తరలించారు.

నల్లమందు తయారీ కేంద్రంపై దాడి

బండ్లగూడ, మే 2: నల్లమందు తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి, రూ.కోటి 73లక్షల విలువ జేసే ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ వివరాలను వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్‌లో హజార్, ఓంప్రకాశ్ కలిసి నల్ల మందును తయారు చేసి, విక్రయిస్తున్నట్టు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు కలిసి నల్లమందు తయారీ కేంద్రంపై గురువారం దాడి చేశారు. రూ. కోటి 73 లక్షల విలువ జేసే ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. హజార్‌ను అరెస్టు చేయగా..పరారీలో ఉన్న ఓం ప్రకాశ్ కోసం గాలిస్తున్నారు.

రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్ డిస్మిస్

నాంపల్లి కోర్టులు, మే 2 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ కేసులో నాలుగో ముద్దాయి, రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో కొనసాగుతున్న రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ 1వ అదనపు జిల్లా జడ్జి రమాకాంత్‌రావు గురువారం తీర్పును ప్రకటించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.సాంబశివారెడ్డి కోర్టుకు తెలిపిన వివరాలను పరిగణనలోకి తీసుకుని బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ కీలక దశకు చేరుకున్నదని, సాక్షుల వాంగ్మూలాలను, సాక్ష్యాధారాలను సేకరిస్తున్న నేపథ్యంలో నిందితుడికి బెయిల్ మంజూరు చేయవద్దని పీపీ కోర్టుకు వివరించారు. పీపీ వాదనలను ఏకీభవించిన కోర్టు.. నిందితుడి తరపున దాఖలు చేసిన మొదటి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన నిందితుడు ప్రణీత్‌రావుతో పాటు భుజంగరావు, తిరుపతన్నల తరపున దాఖలైన బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన విషయం తెలిసింది.

నిర్మాణ- భూ యజమానుల ఒప్పందం వాణిజ్యపరమైనదే: హైకోర్టు

హైదరాబాద్, మే 2(నమస్తే తెలంగాణ): నిర్మాణదారు, భూ యజమానుల మధ్య జరిగే వివాదాలు వాణిజ్యపరమైనవే అవుతాయని హైకోర్టు పేర్కొంది. వీటిని వాణిజ్య కోర్టులు విచారణ చేయవచ్చునని స్పష్టం చేసింది. రాజేంద్రనగర్ మండలం కోకాపేటలో 7.5 ఎకరాల భూమి అభివృద్ధి వివాదంలో భూమి యజమాని పిటిషన్‌ను అనుమతించడాన్ని లెజెండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో సవాల్ చేసింది. దీనిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.అనిల్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. నిర్మాణదారు, భూ యజమానుల మధ్య వివాదం వాణిజ్యపరమైనదేనని తేల్చుతూ పిటిషన్‌ను కొట్టేస్తూ తీర్పు చెప్పింది.

హబీబ్‌నగర్‌లో ప్లంబర్ హత్య

మెహిదీపట్నం, మే 2: మామ, బావమరిది చేతిలో దెబ్బలు తిని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మరణించాడు. ఈ ఘటన హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మాసాబ్‌ట్యాంక్ నివాసి అయూబ్(39) ప్లంబర్. అతడు ఏప్రిల్ 27న మల్లేపల్లి ప్రైమ్ ఫంక్షన్ హాల్ సమీపంలోని జియాన్ అపార్టుమెంట్‌కు వచ్చాడు. అక్కడ తన మామ మొహినుద్దీన్(60), బావమరిది బాబా (28) తో తాగిన మైకంలో గొడవపడ్డాడు. ఈ క్రమంలో మొహినుద్దీన్, బాబా కలిసి అయూబ్‌పై దాడి చేశారు. దెబ్బలు తగలడంతో అయూబ్ స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అతడు బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉన్నదని పోలీసులు తెలిపారు.

మంటల్లో పడి.. సజీవ దహనం

శేరిలింగంపల్లి, మే 2: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మంటల్లో పడి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దుంపాక బాబు(33) బతుకుదెరువు నిమిత్తం నగరానికి వలసవచ్చి హాఫీజ్‌పేటలో ఉంటున్నాడు. అతడు కూలీ. మద్యానికి బానిసైన బాబు రోజువారీ మాదిరిగానే బుధవారం కూలి పనులకు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వెళ్లలేదు. అంజయ్యనగర్ రాంకీ రోడ్డు మూల మలుపు వద్ద ఉన్న చెత్త డంప్‌లో వచ్చిన మంటల్లో పడి ఓ వ్యక్తి సజీవ దహనమైనట్లు స్థానికులు గుర్తించి, ఈ విషయాన్ని గురువారం రాయదుర్గం పోలీసులకు తెలిపారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతదేహాన్ని చూసి, మృతుడు బాబుగా గుర్తించారు. తాగిన మైకంలో మంటల్లో పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి భార్య సంధ్య ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పీ2పీ క్రిప్టో ట్రేడింగ్ చేస్తున్నారా.. జాగ్రత్త.!

హెచ్చరిస్తున్న సైబర్‌క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ చెల్లింపులు వంటివి పెరిగిన కొద్దీ సైబర్ నేరాలు సైతం రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా పెట్టుబడిలు, పార్ట్ టైమ్ జాబ్స్, గిఫ్ట్‌ల పేరుతోనే కాకుండా.. ఈ మధ్య కాలంలో పీర్ టు పీర్ (పి 2 పి) క్రిప్టో ట్రేడింగ్ మోసాలు పెరిగిపోతున్నట్లు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. పీ2పీ పద్ధతిన క్రిప్టో ట్రేడింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ఇందులో ఎక్కువగా మోసగాళ్లే ఉంటున్నట్లు సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. ప్రజలు పీ2పీ క్రిప్టో ట్రేడింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఏదైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆటో ప్రయాణికులను.. దోచుకుంటున్న ముఠా అరెస్టు

సిటీబ్యూరో, మే 2 (నమస్తే తెలంగాణ): అమాయకులను ప్యాసింజర్‌లా ఆటోలో ఎక్కించుకొని.. దోపిడీ, దొంగతనాలకు పాల్పడుతున్న ఒక ముఠాను మీర్‌చౌక్ పోలీసులు అరెస్టు చేశారు. మీర్‌చౌక్ ఏసీపీ వెంకటేశ్వరరావు మీడియాకు వివరాలను వెల్లడించారు. చాంద్రాయణగుట్టకు చెందిన అబ్దుల్ ఖాజా, కాంచన్‌బాగ్‌కు చెందిన మహ్మద్ ఇంతియాజ్, మహ్మద్ నవాజ్, గులాం హసన్ స్నేహితులు. ఇందులో ఇద్దరు ఆటో డ్రైవర్లు కాగా, మరో ఇద్దరు ఇతర పనులు చేస్తుంటారు. రాత్రి వేళల్లో ఆటోలో తిరుగుతూ.. ఒంటరిగా వెళ్లే వారిని ప్యాసింజర్‌లా ఆటోలో ఎక్కించుకుంటున్నారు. ప్రయాణికుల దృష్టి మళ్లించి దోపిడీ, దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నారు. ఈ ముఠాపై ట్రై పోలీసు కమిషనరేట్ల పరిధిలో పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి. కాగా, ఖమ్మం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన వ్యాపారి మహ్మద్ అబ్దుల్ జలీల్ గత నెల 25వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో నయాపూల్ వద్ద నడుచుకుంటూ ఎంజీబీఎస్ వైపు వెళ్తుండగా.. ఈ ముఠా సభ్యులు తమ ఆటోలో ఎక్కించుకున్నారు. కొంత దూరం వెళ్లిన తర్వాత అబ్దుల్ జలీల్ పరిస్థితి గమనించి కిందకు దిగుతుండగా.. అతడి ఫోన్, పర్సు లాక్కుని అక్కడి నుంచి పారిపోయాడు. బాధితుడి ఫోన్‌ను ఉపయోగించుకొని బ్యాంకు ఖాతాలు ఖాళీ చేశారు. బాధితుడు మీర్‌చౌక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని ముఠాలోని నలుగురిని అరెస్టు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 26/5 చార్‌ధాం, 11/6 నేపాల్ ముక్తినాథ్, 7/7 నవాదేవి అమరనాథ్, 10/7 వైష్ణవి అమరనాథ్ @ 9908844377 NT-311998

PLOT FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIIMS & RRR గ॥కే॥ 4,500/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

HOUSE FOR SALE

★G+1 Independent House 110 Sq.Yds, G+2 BHK, 1st Floor 3 Rental Portion @ Subash Nagar, Jeedmetla, Suchitra. Cont: 6300279640. NT-311894

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest rooms. Most Suitable for BPO. Chance Deal. Rs.5,299/ Sft. clr Title. no dedicated parking. 9948350002 NT-328338

WANTED

jobs Apply Now!

★Drivers, Ayahs, Sisters, DMOs, Gynec, Specialists Sreedhar Kidney ivf Polyclinics, Mehidipatnam Gachibowli. Ph: 9000031893, 9059343005, 9848030473 NT-311893

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

★CIVIL Site Engineer with Experience 5 Years Job Location: Chandanagar, Contact: +91 9912990546 NT-328215

★ACCOUNTANTS/ Assistants, Graduates/ CA Articles with Exp in Tally, GST, Income Tax. M/F Salary 10-25k. Murthy & Sastry Narayanaguda Metro Pillar B-1176, Hyd. telikepalli2001@rediffmail.com. Ph: 9396549089 NT-327805

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899 NT-311845-All

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

అర్జెంటుగా కావలెను

★RTC లో పనిచేయుటకు ITI Motor, Diesel Machanics, Electricians and సెక్యూరిటీ గార్డ్స్ కావలెను (వసతి సౌకర్యం కలదు) Ph: 040-66366664, 9246663777, 9392663777. NT-311994

CHANGE OF NAME

★I, PITTALA MEGHA LATHA, FLAT NO 611, BLOCK-E, AVANI, PRAGATHIS RAGHUPATHI COUNTY, Kakatiya Hills, Manam Pharmacy Lane, Pragathinagar, Bachupally, District Medchal-Malkajgiri 500090 TS, Changed My Name as KOLIPAKA MEGHA LATHA NT-311848

★నేను, రక్తపు జయ కుమార్, S/o. R. నర్సింహ, 10వ తరగతి, CMT మిస్సైల్ అసెంబుల్, BDL, తల్లిదండ్రుల పొరపాటు కారణంగా పాఠశాల రికార్డులలో తప్పుగా నమోదు చేయబడిన వాటిని సరిదిద్దడం కోసం, ఇకపై రక్తపు జయ కుమార్ గౌడ్ అని పిలవబడుతుంది. NT-311848

★I, SHIPRA SINGH, D/o. SANJAY SINGH, 7-1-282, F-101, Sai Krishna Towers, scientific colony, near yellamma temple, Balkampet, Ameerpet, Hyderabad, Telangana-500038. have changed my name to KSHIPRA SINGH and solemnly declare. NTW-00

CHANGE OF NAME

★I, Areepu Rama Padma W/o Godavarthy Mahesh Kumar R/o Flat No. 402, Block-E, Aparna Sarovar, Kancha Gachibowi, Seri Lingampally, Ranga Reddy, Hyd- 500046, TS, Changed my name from Areepu Rama Padma to Godavarthy Padma. NT-334253

★I, K V L D JYOTHIRMAYEE W/o MANGILIPALLY KRANTHI CHARAN R/o H.No. 2-98/1, FLAT No. 102, ABHITEJA ENCLAVE APTS, SAI NAGAR COLONY, CHAITANYAPURI, RANGA REDDY DISTRICT, T.S-500060. CHANGED MY NAME AS MANGILIPALLY JYOTHIRMAI. NT-340438

★I, PENMETSA SRINIVAS RAJU, (New Name) S/o. PENMETSA VENKATA NAGENDRA SATYA SURYA RANGANADHA RAJU, R/o. H.No.4-27/10, Khanapur Village, Gandipet Mandal, R.R-Dist-500075, Telangana. Have changed my name from PENMATCHA SRINIVASA RAJIV (OLD NAME) To PENMETSA SRINIVAS RAJU (NEW NAME) Hence forth Iam being called as PENMETSA SRINIVAS RAJU (New Name) for all purposes NT-311849

★I, Vullenthala Srikanth R/o: 1-40/B, Asmatpur (v), Post Japal, Manchal, Rangareddy Dist, TS. changed my name as Vullinthala Srikanth S/o Vullinthala Jangaiah NT-340438

LOST

★I, Tokala Srinivas Yadav S/o T. Ramaiah, R/o 4-12/33, Saraswathinagar, Medchal, Medchal Malkajgiri District, Telangana State, Passport with No.T-4802916. original Passport was lost by me while shifting my house articles from rental house at Banda Maisamma Nagar, Hyderabad, to my own house R/o 4-12/33, Saraswathinagar, Medchal, Medchal Malkajgiri District, Telangana State, if found pls contact me: 9059888606, 9398502991 NT-312000

★I, Kancharla Gopinath, S/o Kancharla Mallikarjuna Rao residing at 8-3-616/43, Yellareddyguda, Ameerpet, 500073. I lost my passport with no. T0629789 on 26/03/2024 at Yusufguda, Hyderabad. If anyone found please call on +918125424729. NT-4783

★I, Uppalapati Sreedevi D/o Sree Rama Satyanarayanaraju H:no Quarter no, A/403, BDL Bhanoor, Sangareddy, T.S. I have lost my original sale deed Document Bearing no 24937/06 on date:7-12-2006 of plot no. 38 and Document no.10166/07 date: 31-7-2007 plot no.37 Reg at DRO Rangaredy in sry no 12 & 17 if any found Pls cont: 9490155478 NT-334253

★I, Jakkula Rajashekar Yadav, S/o. Jakkula Mallesh, R/o. Plot No. 678, Mallareddy Nagar-2, Gajularamaram, Medchal-Malkajgiri, T.S- 500055, I lost my Passport bearing No. L5584381 issued at Hyderabad on 29/10/2013 validated till 28/10/2023. While travelling at Gachibowli area on date 25/04/2024. If anybody found please Contact: 9885117758. NT-334253

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills,